నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం22
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# ఆనం V/S మేకపాటి

- ఆత్మకూరు లో గెలుపు ఎవరిది...?

-అనుభవం ఆనం కు ప్లస్

-అవినీతి ఆరోపణలు విక్రమ్ కు మైనస్

- మేకపాటి ని దెబ్బతీసిన వలసలు



ఆనం. రామనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి



మేకపాటి. విక్రమ్ రెడ్డి, వైస్సార్సీపీ అభ్యర్థి

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )**
**శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోనే ఆత్మకూరు నియోజకవర్గం కు మంచి పేరు ఉంది. ఇక్కడ నుంచి అతిరధ మహారధులు ఎంతో మంది శాసన సభ్యులు గా ఎన్నికై ఆ స్థానం కు కీర్తి తెచ్చారు. ప్రస్తుత ఎన్నికల్లో రాజకీయ సుధీర్ఘ అనుభవం కలిగిన ఆనం రామనారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా, అనుభవం అంతగా లేని మేకపాటి కుటుంభం పేరుతో విక్రమ్ రెడ్డి వైస్సార్సీపీ అభ్యర్థి గా పోటీలో ఉండి తమ విజయఅవకాశాలు పరీక్షించుకుంటున్నారు.**

**ఆత్మకూరు లో గెలుపు ఎవ్వరిది.....?**

ఆత్మకూరు నియోజకవర్గం లో గెలుపు ఎవ్వరిని వరిస్తుందోనని రాజకీయ విశ్లేషకులు ఎదురు చూస్తున్నారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విశేష అనుభవం ఉన్న ఆనం రామనారాయణ రెడ్డి ని, వైస్సార్సీపీ అభ్యర్థి గా మేకపాటి విక్రమ్ రెడ్డి ఎదుర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం కు తాను ఆర్థిక మంత్రి గా ఉన్నప్పుడు చేసిన ఎన్నో అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ ఆనం రామనారాయణ రెడ్డి ఓట్లు అడిగారు. తన అన్న మేకపాటి గౌతమ్ రెడ్డి మృతి తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో మేకపాటి విక్రమ్ రెడ్డి విజయం సాధించారు. రాజకీయం గా కుదురుకోక మునుపే ఎన్నికలు రావడం తో విక్రమ్ రెడ్డి తాము ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు గురించి చెబుతూ ఓట్లు అడిగారు. దీంతో ఇక్కడ అభివృద్ధి కి ప్రజల మద్దతు ఉంటుందా, సంక్షేమ పథకాలు వైపు ప్రజలు చూస్తున్నారా అనే విషయం జూన్ నాల్గవ తేది న తెలియనుంది.

**అనుభవం ఆనం కు ప్లస్..........**

సుధీర్ఘ రాజకీయ అనుభవం, ఎన్నోసార్లు రాష్ట్ర మంత్రి గా పని చేసిన అనం రామనారాయణ రెడ్డి కి ఈ ఎన్నికల్లో ప్లస్ పాయింట్ అయింది. ఆర్థిక శాఖ మంత్రి గా పని చేసిన రోజుల్లో కోట్లాది రూపాయలు తీసుకొని వచ్చి ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి కి ఖర్చు చేశారు. ఆత్మకూరు పట్టణం లో సైతం ఇప్పుడు కనిపిస్తున్న ప్రభుత్వ భవనాలు అన్నీ ఆనం హయాంలో కట్టినవే కావడం గమనార్హం. అనుభవం, అభివృద్ధి కలిసి తనను విజయం వైపు తీసుకొని వెళ్ళతాయానే ధీమా తో ఆనం రామనారాయణ రెడ్డి ఉన్నారు.

**అవినీతి ఆరోపణలు విక్రమ్ రెడ్డి కి మైనస్........**

ఆత్మకూరు నియోజకవర్గ వైస్సార్సీపీ అభ్యర్థి గా పోటీ చేసిన మేకపాటి విక్రమ్ రెడ్డి పై వస్తున్నా అవినీతి, ఆరోపణలు ఆయనకు మైనస్ గా మారిపోయాయి. ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు, మంత్రి గా ఉన్న స్వర్గీయ మేకపాటి గౌతమ్ రెడ్డి పై ప్రతిపక్ష పార్టీ లు సైతం అవినీతి ఆరోపణలు చేయలేకపోయాయి. రాజకీయాలు పై పెద్ద గా అవగాహన లేని మేకపాటి విక్రమ్ రెడ్డి, శాసన సభ్యునిగా ఎన్నికైన తరువాత ఎక్కువగా తన పి. ఏ. ల పైనే ఆధారపడటం ఆయనకు ఇబ్బందులు తెచ్చి పెట్టాయి. ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరమ్ )ను ఏర్పాటు చేసి చందాలు రూపం లో కోట్ల రూపాయలు వాసులు చేసిన వాటికీ లెక్కలు చూపకుండా అవినీతి కి పాల్పడ్డారని ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచార సభలో ఆరోపణలు చేసిన వాటికి సమాధానం చెప్పడం లో విక్రమ్ రెడ్డి వెనుకబడి పోయారు. మర్రిపాడు తహసీల్దార్ కార్యాలయం ఆవరణం ను విక్రమ్ రెడ్డి పి. ఏ. కబ్జా చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, సంగం తిరమన తిప్ప కొండను, పెరమన కొండను సైతం తవ్వి గ్రావెల్ తరలించి సొమ్ము చేసుకున్నారనే ఆనం ఆరోపణలకు విక్రమ్ రెడ్డి నుంచి మౌనం కు సమాధానం కావడం విశేషం.

**మేకపాటి దెబ్బతీసిన వలసలు......**

మేకపాటి విక్రమ్ రెడ్డి ని తన పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీ లోకి వెళ్లిన నాయకుల వలసల వలన దెబ్బతగిలిందని చెబుతున్నారు. విక్రమ్ రెడ్డి కి రాజకీయాలు తెలియక పోవడం తో ఆయన పి. ఏ. లు, మండలం లో ఒక నేతపై ఆధార పడటం వలన వలసలకు దారి తీసింది. మండలం లోని నేతలు పి. ఏ. లను మెప్పించాల్సి రావడం తో పలువురు నేతలు విరక్తి చెంది పార్టీ ని వీడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. వైస్సార్సీపీ నుంచి తెలుగుదేశం పార్టీ లోకి వలసలు 50శాతం జరిగితే తెలుగుదేశం పార్టీ నుంచి వైస్సార్సీపీ లోకి 10శాతం కూడా వలసలు రాకపోవడం విశేషం.

## ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల ప్రవర్తననియమావళి ఉల్లంఘన జరగకుండా చూడాలి

-జిల్లా కలెక్టర్,ఎం.హరి నారాయణన్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**జిల్లాలోఎన్నికల తర్వాత రాజకీయ ఘర్షణలు, అల్లర్లు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ రిటర్నింగ్ అధికారులను

మిగతా 2లో

## పకడ్బందీగా టెన్త్, ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

- ఈనెల 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు పదోతరగతి

- ఈనెల 24 నుంచి జూన్ 1 వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు

- జిల్లా రెవెన్యూ అధికారి లవన్న



2లో...

## రూ. కోటి 50 లక్షలు విలువ చేసే సెల్ ఫోన్ల స్వాధీనం

- బాధితులకు అందజేసిన ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్

- మొబైల్ హంట్ సేవలు మంచి ఫలితాలు ఇస్తుంది



2లో...

సూర్య
www.suryaa.com
బుధవారం 22 మే 2024

# నెల్లూరు నియోజకవర్గం

## పకడ్బందీగా టెన్త్, ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ

**నెల్లూరు (మేజర్ న్యూస్ )** జిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి లవన్న అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ వీసీ హాల్ లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ లవన్న మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ నుంచి జూన్ 3 వరకు పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించనున్నట్లు డిఆర్ఓ చెప్పారు. జిల్లావ్యాప్తంగా 39 పరీక్షా కేంద్రాల్లో 7083 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరవుతున్నట్టు తెలిపారు. అలాగే ఈనెల 24 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు రెండు పూటలా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో 51 పరీక్షా కేంద్రాల్లో 20298 మంది ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 5,592 మంది ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు మొత్తం 25,890 మంది విద్యార్థులు ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. పరీక్ష సమయానికి నిర్ణీత సమయాన్ని కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేలా, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ రెండు పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లను చేయాలని, పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఎక్కడా కూడా జిరాక్స్ కేంద్రాలు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో గుర్తింపు పొందిన అధికారులు, సిబ్బంది మాత్రమే ఉండాలన్నారు. ఇతర వ్యక్తులు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పరీక్షా కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలని, అలాగే ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల సమయంలో అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల ద్వారా పరీక్షా కేంద్రాల వద్ద శానిటేషన్ పనులను చేయించాలని అన్నారు. ఆర్ టి సి వారు విద్యార్థులకు సౌకర్యవంతంగా పరీక్షలకు ఒక గంట ముందుగానే వెళ్ళే విధంగా వివిధ గ్రామాల నుంచి బస్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు భద్రత, మౌలిక వసతులు కల్పించి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని డిఆర్ఓ సూచించారు.

**జూన్ 1 నుంచి 8 వరకు టెన్త్, ఇంటర్ ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ పబ్లిక్ పరీక్షలు,**

జూన్ ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు ఏపీ ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు డిఆర్వో లవన్న తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఓపెన్ స్కూల్ పరీక్షలను నిర్వహిస్తామన్నారు. మూడు కేంద్రాల్లో టెన్త్, నాలుగు కేంద్రాల్లో ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలను నిర్వహించనున్నట్లు చెప్పారు.

తొలుత జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహణకు చేపట్టాల్సిన కార్యాచరణ పై ఆర్ ఐ ఓ శ్రీనివాసులు, డిఈవో రామారావు కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో డి పి ఓ సుస్మిత, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డిప్యూటీ డీఈవోలు లక్ష్మి ప్రసన్న, రఘురామయ్య, ప్రసాద్ రావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల ప్రవర్తననియమావళి ఉల్లంఘన జరగకుండా చూడాలి

ఆదేశించారు. మంగళవారం స్థానిక తిక్కన ప్రాంగణంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల నోడల్ ఆఫీసర్లతో ఎన్నికల ప్రవర్తన నియమావళి మరియు కౌంటింగ్ ప్రక్రియపైజిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు రాబోయే 13 రోజులు అప్రమత్తంగా ఉండి ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఎన్నికల తర్వాత క్షేత్రస్థాయిలో ఘర్షణలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పించాలన్నారు. జిల్లాలో ఎన్నికలు పూర్తయినప్పటికీ కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి నిరిటర్నింగ్ అధికారులు తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకుఒక స్టాటిక్ సర్వైలెన్స్ మరియుఅన్ని ఎఫ్.ఎస్.టి ములు కొనసాగిస్తున్నామన్నారు . ఎన్నికల సంఘం ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఎత్తివేసినట్లు ప్రకటించే వరకు కూడా అధికారులందరూ గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో మండలాలకు నియమించిన నోడల్ అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పరిశీలించాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ని రిటర్నింగ్ అధికారులు నోడల్ ఆఫీసర్లు పరిశీలించారు. జిల్లాలో క్షేత్రస్థాయిలో రాజకీయ ఘర్షణలు జరగకుండా కిందిస్థాయి సిబ్బందితో సమాచారం తెప్పించుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయ ఘర్షణలపై ఎన్నికల సంఘం సీరియస్ గా ఉందన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్లు పోలీసు అధికారులు సంయుక్తంగా వెళ్లి గ్రామాల్లో పర్యటించా లన్నారు. జిల్లాలో ఎన్నికలపై ఫిర్యాదులు వస్తున్నాయని ప్రతి ఫిర్యాదును పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఉన్న ఎన్నికల స్ట్రాంగ్ రూములను వద్దకు రిటర్నింగ్ అధికారులు ప్రతిరోజు సందర్శించాలన్నారు. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ జరుగు తున్నందున కౌటింగ్ కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని రిటర్నింగ్ అధికారులు ఆదేశించారు. కౌంటింగ్ నిర్వచనానికి అవసరమైన సిబ్బందిని కేటాయించాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ కునియమించిన సిబ్బందికి త్వరలో శిక్షణ ఇస్తామని కలెక్టర్ చెప్పారు. మండు వేసవిలో కూడా ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించినందుకు ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ సౌజన్య, కోవూరు రిటర్నింగ్ అధికారి సేదు మాధవన్, నెల్లూరు సిటీ రిటర్నింగ్ అధికారి వికాస్, కందుకూరు రిటర్నింగ్ అధికారి జి. విద్యాధరి, కావలి రిటర్నింగ్ అధికారి సీనా నాయక్, ఆత్మకూరు రిటర్నింగ్ అధికారి కే. మధులత, సర్వేపల్లి రిటర్నింగ్ అధికారి బి.చిన్న ఓబులేష్ ,ఉదయగిరి రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్, నోడల్ ఆఫీసర్లు టీ.బాపిరెడ్డి ఎస్. రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి విచారణకైనా సిద్ధం
### ... బ్లడ్ శాంపిల్స్ నేను ఇస్తా సోమిరెడ్డి ఇస్తాడా..
### .. ఎమ్మెల్యే స్టిక్కర్ సంబంధించి కుట్ర కోణం
### .. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్)**రేవు పార్టీకి సంబంధించి సోమిరెడ్డి చేసిన ఆరోపణపై ఎలాంటి విచారణ కైనా సిద్ధమని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన హైదరాబాదులో మీడియా సమావేశం నిర్వహించారు. టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి మతి భ్రమించిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తో టీడీపీ పొత్తు ఉన్నది కాబట్టి ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమన్నారు. రేప్, రేవ్ పార్టీలు సోమిరెడ్డి కి అలవాటు, సోమిరెడ్డి పై ఎన్నో ఆరోపణలు వచ్చాయన్నారు. అడోళ్ల జీవితలు నాశనం చేసి, చెప్పు దెబ్బలు తిన్న చరిత్ర సోమిరెడ్డి దని విమర్శించారు. సోమిరెడ్డి నీచుడు, సప్త వ్యసనపరుడు, తన స్థాయి మరిచి మాట్లాడుతున్నాడన్నారు . తాను ఛాలెంజ్ చేస్తున్నానని.. తన పాస్ పోర్ట్ నా దగ్గర ఉందని నా పాస్ పోర్ట్ మరెక్కడైనా ఉంటే రుజువు చేయాలన్నారు. గతంలో సోమిరెడ్డి చేసిన ఆరోపణలకు కూడా సీబీఐ తనకు క్లీన్ చిట్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. సోమిరెడ్డి కామాంధుడు.. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి ప్రభుత్వ మహిళా డాక్టర్ పై రేప్ చేయబోయి చెప్పు దెబ్బలు తిన్నాడని ఈ వార్త జమీన్ రైతు పేపర్ లో రాసింది నిజం కాదా అని ప్రశ్నించారు.టిడిపిలో పదవులు, హొదాలు ఇప్పిస్తానని పార్టీలో ఎందరో మహిళలను మోసం చేసిన సోమిరెడ్డి చరిత్ర నెల్లూరు జిల్లా అంతా తెలుసన్నారు. రాత్రయితే మందు తాగి చంద్రబాబు ని, లోకేష్ ని అమ్మనా బూతులు తిట్టే సోమిరెడ్డి అడియో రికార్డ్ లు టిడిపి లీడర్స్ దగ్గర ఉన్నాయని వాటి పై సోమిరెడ్డి ఏమి సమాధానం చెబుతాడని ప్రశ్నించారు . గౌరవం, మర్యాద, హుందతనం ఇదే కాకాణి కుటుంబం చరిత్రని.. చిల్లర వేషాలు, చిలకొట్టుడులు, రేప్ లు, బ్లాక్ మెయిలింగ్ సోమిరెడ్డి నీచ చరిత్ర అని ధ్వజమెత్తారు. రేప్ లు, రేవ్ పార్టీ లు, డ్రగ్స్ పార్టీలు, వ్యభిచారులతో చిందులు వేయడంలో సోమిరెడ్డి కి పెద్ద హిస్టరినే ఉంది.. టిడిపి లో ఏ మహిళా లీడర్ ని అడిగినా సోమిరెడ్డి వంకర బుద్ధి గురించి చెబుతారన్నారు. తను బ్లడ్ సాంపిల్స్ ఇవ్వడానికి ఎక్కడైనా, నెల్లూరు లో అయినా సిద్ధమని సోమిరెడ్డి నువ్వు కూడా ఇవ్వు ఎవరు మందు తాగుతారో, ఎవరు డ్రగ్స్ తీసుకుంటారో తెలియాలన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## రూ. కోటి 50 లక్షలు విలువ చేసే సెల్ ఫోన్ల స్వాధీనం
### - బాధితులకు అందజేసిన ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్
### - మొబైల్ హంట్ సేవలు మంచి ఫలితాలు ఇస్తుంది



**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**జిల్లాలోని ప్రాంతాల్లో ఫోన్లు అపహరణకు గురి కావడంతో బాధితులు పెద్ద ఎత్తున పోలీసులకు ఫిర్యాదు తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ పర్యవేక్షణలో నిఘా ఉంచిన పోలీసులు మంగళవారం కోటి 50 రూపాయలు విలువచేసే 600 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి వివరాలను వెల్లడించారు. మొబైల్ హంట్ ద్వారా మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ఈ క్రమంలో ఆరు విడతలలో రూ 6.85 కోట్లు విలువ చేసే 2320 సెల్ఫోన్లను బాధితులకు అందజేయడం జరిగిందని చెప్పారు. సరైన బిల్లులు లేని కొత్త , పాత మొబైల్స్ లను కొనుగోలు చేయొద్దని సూచించారు. మొబైల్ పోగొట్టుకున్న బాధితులు పోలీస్ వాట్సాప్ నంబర్ కు మెసేజ్ చేయాలన్నారు. బాధితులు ఈ సందర్భంగా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేశారు. మొబైల్ ఫోన్స్ ను రికవరీ చేయడంలో శ్రమించిన సైబర్ క్రైమ్ అనాలిసిస్ బృందాన్ని, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ సిఐ రామకృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు.



**నెల్లూరు కల్చరల్ (మేజర్ న్యూస్):**నెల్లూరు నగరంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు మంగళవారం జరిగింది.మొత్తము 62 రోజులు గాను రూ16,39,705/-అన్నదానం రూ37,418/- ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి జే శ్రీనివాస్ ,రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయిస్ , సిబ్బంది పాల్గొన్నారు.



బర్త్ డే సెలెబ్రేషన్ లో కేక్ కట్ చేయడం ఒక సంప్రదాయం అయిపోయింది. రాజస్థాన్ మారుమూల గ్రామాల్లో కేక్ బదులు ఫ్రూట్స్ ను కట్ చేయాలని అక్కడి రైతు కుటుంబాల యువకులు ఒక ఉద్యమంలా ప్రచారం చేస్తున్నారు. దీనివల్ల వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం పెరిగి రైతులు లాభపడతారు

# కోవూరు నియోజకవర్గం

## ఘనంగా పోలేరమ్మ గ్రామోత్సవం.





**విడవలూరు మేజర్ న్యూస్.** మండలంలోని ఊటుకూరు గ్రామంలో వెలసిన పోలేరమ్మ గ్రామోత్సవాన్ని మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు దొంగలు నైవేద్యం సర్ది కార్యక్రమాన్ని స్థానికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. తెలుగు అమ్మవారినీ ప్రత్యేక అలంకరణలో ఉంచి పూజలు నిర్వహించి మహిళా భక్తులు అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు ఈ సందర్భంగా గ్రామంలోని మహిళా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి ప్రతిమగా ఉన్న వేప చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం రాత్రికి బ్రహ్మోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

## ఈనెల చివరినాటికి మనబడి నాడు నేడు అన్ని పనులు పూర్తి చేయాలి.



**ఉదయగిరి మేజర్ న్యూస్** ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారులైన షేక్ మస్తాన్ వలి MEO1 , తోట శ్రీనివాసులు MEO2 జిల్లా ఉన్నత పాఠశాల అప్ప సముద్రం నందు జరుగుతున్న మనబడి నాడు నేడు పనులను పరిశీలిస్తూ అదనపు తరగతి గదుల నిర్మాణము, నూతన టాయిలెట్స్ నిర్మాణము మరియు ఎలక్ట్రిఫికేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పాఠశాల కమిటీ వారిని మరియు మేస్త్రీలను సమన్వయపరుస్తూ, సకాలంలో బిల్లులు చెల్లిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులు టి విజయకుమార్ గారికి నాడు నేడు కమిటీ సభ్యులకు తెలియజేశారు. పనులు పూర్తి అయిన బిల్లులను ఎప్పటికప్పుడు నగదు పుస్తకం నందు నమోదు చేస్తూ బిల్లులను ఎస్టిఎంఎస్ యాప్ నందు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని తెలియజేశారు. అదనపు తరగతి గదుల నిర్మాణము లింటెల్ లెవెల్ వరకు పూర్తయినందున ప్రతిరోజు ఉదయం సాయంత్రం పూట పూర్తి అయిన కాంక్రీట్ మరియు గోడలకు నీటితో క్యూరింగ్ చేయాలని ప్రధానోపాధ్యాయులకు నాడు నేడు కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి విజ

# బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయండి



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు .సందర్భంగా మంగళవారం సాయంత్రం నెల్లూరు ఆర్డీవో కార్యాలయం నందు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం మలోలా గారి అధ్యక్షతన దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి శ్రీ వి గిరికృష్ణ గారిచే వివిధ శాఖ అధికారులు తో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగినది . ముందుగా ఆర్డీవో గారికి ఆలయ అర్చకులు వేదపండితులు ఆశీర్వచనం అందజేశారు .తదుపరి బ్రహ్మోత్సవ గోడపత్రిక కరపత్రములు ఆవిష్కరించుట జరిగినది. తదుపరి వివిధ శాఖ అధికారులతో బ్రహ్మోత్సవమునకు విచ్చేయు భక్తులు సౌకర్యార్థం వివిధ ఏర్పాట్లపై చర్చించారు. పోలీస్ బందోబస్తు, వైద్య సేవలు, విద్యుత్ 24 గంటలు అందుబాటులో ఉండవలసిందిగాను మరియు ఇతర శాఖ అధికారులు కూడా సమన్వయంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయవలసినదిగా సూచనలు చేశారు. ఈ సమావేశం నందు జిల్లా దేవదాయ శాఖ అధికారి శ్రీ జంజనం శ్రీనివాస్ , పోలీస్, రెవెన్యూ, వైద్య, ఇరిగేషన్, ఎక్సైజ్, విద్యుత్ తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి



తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

### .. జిల్లా కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు

**నెల్లూరు (మేజర్ న్యూస్)** రాష్ట్రంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి త్రాగునీరు, విద్యుత్ సరఫరా,జాతీయ ఉపాధి హామీ పథకము, శాంతిభద్రతల అమలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆయన అధికారులు ఆదేశించారు. రాష్ట్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద కూలీలకు ఎక్కువ శాతం పనులు కల్పించాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతరం ఘర్షణలు, అల్లర్లు జరగకుండా శాంతి భద్రతలు కాపాడాలని ఆయన కలెక్టర్లకు చెప్పారు. నెల్లూరు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ పాల్గొన్నారు.

# ఆత్మకూరుకు దక్కిన ప్రాధాన్యతాపదవులు













**-8దపాలు ఎం.పి పదవి**

**-ఒకదపా జెడ్పీచైర్మెన్ పదవి**

**-రెండుదపాలు శాసనమండలి**

**-11దపాలు స్థానికులకు ఎమ్మెల్యేపదవి**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన పలువురికి ప్రాధాన్యతా పదవులు లబించడం ప్రత్యేకతగా ఉండగా ఈ నియోజకవర్గానికి చెందిన నాయకుడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా కూడా ప్రాతినిధ్యం వహిస్తుండడం విశేషం. అనాదిగా పరిశీలిస్తే దాదాపు 18 దపాలు పార్లమెంటు ఎన్నికలు,ఉపఎన్నికలు జరుగగా 7దపాలు ఈనియోజకవర్గానికి చెందిన వారే ఎంపిలుగా ఎన్నికయ్యారు. ఇదే నియోజకవర్గానికి చెందిన నేతకు జిల్లా పరిషత్ చైర్మెన్ పదవి దక్కింది. ఇద్దరికి శాసనమండలి పదవులు కూడా దక్కాయి. 1952 నుండి 17దపాలు శాసనసభ ఎన్నికలు జరుగగా 11దపాలుగా స్థానికులకు ఎమ్మెల్యే పదవులు దక్కాయి. ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం మండలం ఇసుకపల్లి(శంకర్‌నగరం)కి చెందిన దొడ్డవరపు కామాక్షయ్య 1971, 1977, 1980ల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించి పార్లమెంటు సభ్యులయ్యారు. 1999లో కామాక్షయ్య కుమార్తె డాక్టర్ ఉక్కాల రాజేశ్వరమ్మ తెలుగుదేశం తరపున పోటీచేసి విజయం సాధించి ఎంపి అయ్యారు. 2009, 2012, 2014లో ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లికి చెందిన సీనియర్ నాయకులు మేకపాటి రాజ మోహన్‌రెడ్డి కాంగ్రెస్, వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీల తరపున పోటీచేసి విజయం సాధించి ఎంపిఅయ్యారు. గతంలో నరసారావుపేట ఎంపిగా కూడా ఎన్నికయ్యారు. ఆయన కుమారుడు మేకపాటి గౌతంరెడ్డి 2014లో రాజకీయరంగప్రవేశం చేసి ఆత్మకూరు ఎమ్మెల్యేగా వైసిపి అభ్యర్థిగా పోటీచేసి అఖండవిజయం సాధించగా 2019లో మళ్ళీ ఆయన వైసిపి అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించి రాష్ట్ర ఐటి,పరిశ్రమలు,వాణిజ్యశాఖల మంత్రిగా కొనసాగారు. ఆయన అకాలమృతితో ఇటీవల ఉప ఎన్నికలు జరుగగా ఆయన సోదరుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కాగా ఆత్మకూరు పట్టణానికి చెందిన బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఒక దపా శాసనమండలి సభ్యులుగా విజయం సాధించి ఐదేళ్ళు ఎగువసభలో ప్రాతినిధ్యం వహించారు. ఆయన 2014లో ఆత్మకూరు మండల జిల్లాప్రాదేశికనియోజకవర్గంనుండి వైసిపి అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించి జిల్లాపరిషత్ చైర్మెన్ పదవిని కూడా కైవసం చేసుకున్నారు. ఆయన తండ్రి డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి ఈనియోజకవర్గంలో 3దపాలు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ తరపున ప్రాతినిధ్యం వహించగా ఆయన సోదరుడు డాక్టర్ బొమ్మిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి ఆత్మకూరు మండలాధ్యక్షుడుగా, సర్పంచ్‌గా వ్యవహరించారు. ఈనియోజకవర్గానికి చెందిన జి.సి.కొండయ్యఒకదపా, కొమ్మి లక్ష్మయ్యనాయుడు రెండుదపాలు, బొల్లినేని కృష్ణయ్యనాయుడు ఒకదపా, కంచర్ల శ్రీహరినాయుడు ఒకదపా ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. కాగా ఇదే నియోజకవర్గంలోని చేజర్ల మండలం మాముదూరుకు చెందిన విఠపు బాలసుబ్రహ్మణ్యం రెండవ దపా శాసనమండలిసభ్యులుగా గెలుపొంది కొనసాగుతున్నారు. ఈనియోజకవర్గానికి ఇంతటి ప్రాధాన్యత పదవులు లబించడం విశేషం కాగా ఇదే నియోజకవర్గంలోని సంగం మండలం పడమటిపాళెంకు చెందిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్గేయా వైసిపి తరపున పోటీచేసి రెండుదపాలు గెలుపొంది కొనసాగుతుండడం కూడా గమనార్హం. గత ఏడాది ఇక్కడ ఉప ఎన్నికలు జరిగి ఇదే నియోజకవర్గానికి చెందిన మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎమ్మెల్యే కావడంతో ఆత్మకూరుకు అనాదిగా రాజకీయ ప్రాధాన్యత లభించిందని పలువురు చర్చి,ంచుకుంటుంటారు. మళ్ళీ సాధారణ ఎన్నికలు జరిగిన తరుణంలో ఈదపా ఎలాంటి ప్రాధాన్యత లభిస్తుందో అంటూ చర్చించుకుంటున్నారు.

# భూసార పరిరక్షణకు రైతులకు అవగాహన సదస్సు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండలంలోని శ్రీ కొలను చిరమణ గ్రామాల్లో భూసార పరిరక్షణకు రైతులకు మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆత్మకూరు వ్యవసాయ సంచాలకులు వి దేవసేనమ్మ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేంద్రియ ఎరువులైన పేడ ఎరువు కోళ్ల వాన పాముల ఎరువులను వాడాలని తెలిపారు పచ్చి రొట్ట పైర్లు అయిన జీలుగా జనుము పిల్లి పెసర అలసంద పెసర సాగు చేసి పూతకు వచ్చే దశలో నేలలో కలియ దున్ని ఎరువుగా ఉపయోగించాలని తెలిపారు ఈ విధంగా చేయడం వలన ఎకరానికి 20 నుండి 50 కిలోల నత్రజని అందిస్తుందని తెలిపారు పంటల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు చౌడు భూముల సాగుకు అనుకూలంగా మారుతాయని పర్యావరణ కాలుష్యం లేకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలు అందిస్తాయని తెలిపారు అలాగే నీటిని పీల్చుకునే శక్తి పోషకాలను పట్టి ఉంచుకునే శక్తి నేలకు పెరుగుతుందని పంట ఉత్పత్తుల నాణ్యతను రుచిని పెంచుతాయని తెలిపారు నేల ఆరోగ్యం భూసార పరిరక్షణ గురించి రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏఓ రజిని వి ఏ ఏ కె తులసి జె సంధ్యారాణి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరులో తరచూ ట్రాఫిక్ ఇక్కట్లు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ప్రధానరహదారిపై నిత్యం ట్రాఫిక్ స్థంభిస్తూ వాహనకారులు, ద్విచక్రవాహనకారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. గతంలో రోడ్డును విస్తరించినా ఎక్కడబడితే అక్కడే దుకాణాలముందు వాహనాలు నిలుపుతుండడం, సోమశిల రోడ్డు సెంటర్‌వద్ద వాహనాలు అనంతసాగరం వైపు వెళ్ళాల్సిరావడం, అదీగాక ప్రాజెక్టు వద్దకు భారీ వాహనాలు వెళ్ళే సమయంలో మలుపువద్ద నిలిచిపోతుండడం తదితర కారణాలతో తరచూ ట్రాఫిక్ స్థంభిస్తుంటుంది. ఎక్కువగా సోమశిల రోడ్డు సెంటర్ వద్దనే ట్రాఫిక్ స్థంభిస్తుంటుంది. గతంలో దుకాణాల యజమానులు సక్రమంగా సహకరించనందున రోడ్డును ఎక్కువగా విస్తరించలేకపోయారు. మద్యలో డివైడర్లు ఏర్పాటు చేయడం, ఇరువైపులా దుకాణాల ముందు ద్విచక్ర, ఇతర వాహనాలను నిలుపుతుండడం, రోడ్డు అంచుల్లో తోపుడుబండ్ల వ్యాపారాలు తదితరాలతో ట్రాఫిక్ అవస్థలు తప్పడం లేదు. ఈవిషయమై మున్సిపల్, పోలీస్ అధికారులు దృష్టి సారించి పరిస్థితిని గమనించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వీర్లగుడిపాడును ఆత్మకూరుమండలంకు మార్చాలన్నది కంఠశోషేనా



వరదలసమయంలో పడవలో పయనిస్తున్న అప్పటి మంత్రి గౌతంరెడ్డి,ఫైల్‌ఫోటో.)

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వరదలు సంభవించినా, భారీవర్షాలు కురిసినా, సోమశిల జలాశయం నుండి అధికనీటిని పెన్నానదికి విడుదల చేసినా ఆందోళనకు గురయ్యే గ్రామం, అందరికీ గుర్తుకు వచ్చే గ్రామం ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండలం వీర్లగుడిపాడు. ఈగ్రామం సమీపంలోని ఆత్మకూరు మండలంలోకి మార్చాలన్న ఆగ్రామస్థుల కోరిక కంఠశోషగానే మిగిలింది. కేవలం ఐదారువందల జనాభా, 400మందో ఓటర్లు కలిగిన చిన్నగ్రామమై అయినా ఇరువైపులా పెన్నా, బొగ్గేరు నదులు ఉండడంతో పుష్కలంగా సాగునీటి వసతి కలిగి పైర్లతో పచ్చదనం కళకళలాడుతూ కన్పిస్తుంటుంది. గతంలో వరి, కొబ్బరి, సపోటా, తమలపాకులు తదితర పంటలు అధికంగా ఉండేవి. కొంతకాలం క్రితం రొయ్యలు, చేపల గుంటలు కూడా అధికంగా తీసి కొనసాగించారు. క్రమీణా వాటిని కూడా తొలగించి వరిపైరు సాగుచేస్తున్నారు. తమలపాకుతోటలు పూర్తిగా లేకుండా పోయాయి. కొబ్బరిచెట్లు మాత్రం అధికంగా ఉన్నాయి. కాగా ఈగ్రామానికి సంబంధించి పలు సమస్యలు అనాదిగా ఉన్నా నాయకులు హామీలివ్వడమే తప్ప వాటిని గురించి పట్టించుకున్న దాఖలాలు లేనేలేవు. వీర్లగుడిపాడు ఆత్మకూరుకు ఐదారు కిలోమీటర్ల దూరంలో ఉండగా మద్యలో బొగ్గేరు ఉంది. రాకపోకలు సాగించే అవకాశం లేదు. అదీగాక ఈ గ్రామం సంగం మండలంలో ఉంది. ఏ పనిబడినా మండల కేంద్రానికి వెళ్ళాలంటే ఆత్మకూరుమీదుగా 33కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంది. ఆత్మకూరు మండలంలో తమ గ్రామాన్ని చేర్చాలని, బొగ్గేరుపై వంతెన నిర్మిస్తే కేవలం ఐదు కిలోమీటర్లలో ఆత్మకూరు ఉన్నందున , తమ అవసరాలన్నింటికి ఆత్మకూరే అయినందున ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని గ్రామస్థులు అనాదిగా చెబుతుండగా ఎన్నికల సమయంలో మాత్రం నాయకులు అలకించడం, అనంతరం మరిచిపోవడం సాగుతోంది.పెన్నా, బొగ్గేరు నదుల మద్య ఈ గ్రామం ఉండడంతో భారీ వర్షాలు కురిసినా, పైతట్టు ప్రాంతాల్లో వర్షాలు అధికమై సోమశిల జలాశయానికి నిండుగా చేరాక నీటిని పెన్నానదికి లక్షలాది క్యూసెక్కులు విడుదల చేస్తే నదీపరీవాహకంలో లోతట్టుగా ఉన్న వీర్లగుడిపాడు జలదిగ్గంధంకు గురికావడం, గ్రామంలోకి ఐదారు అడుగుల నీరు ప్రవేశించడం జరుగుతుంది. గ్రామంలో ఒకే ఒక కమ్యునిటిహాల్ ఉండగా అందరూ అక్కడే తలదాచుకొని కాలంగడుపుతుంటారు. అధికారులు ఈవలవైపు చేరి ఆహారపదార్ధాలు పడవలద్వారా చేరవేస్తుంటారు. అయితే ఇంతటి ఆందోళనకరమైన పరిస్థితిలో ఈ గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలంటే సారవంతమైన నేలలు, పుష్కలమైన సాగునీరు, ఏడాదిపొడవునా పంటలు అంటూ గ్రామస్థులు తిరస్కరిస్తుంటారు. చిన్ని గ్రామమైనా పాడిపంటలతో గ్రామస్థులకు లాభసాటిమాత్రమే కాకుండా రవాణాదారులకు, వాహనాలకు, విద్యుత్‌చార్జీలు రూపేణా అధికంగా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. కూలీలకు నిత్యం ఉపాధి ఉంటుంది. అలాంటి గ్రామం పలు సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిసారించి ఆత్మకూరు మండలంలో చేర్చడం, బొగ్గేరుపై వంతెన నిర్మించడం, వరదల దృష్ట్యా ఒక పక్కా పునరావాసకేంద్రం నిర్మించడం తదితర చర్యలు తీసుకోవడం లేదని అందరూ వాపోతున్నారు. ఈ గ్రామాన్ని అందుబాటులో ఉన్న ఆత్మకూరుకు మార్పించాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

# ఆత్మకూరు నియోజకవర్గం

## చిరమన పీహెచ్సీ సిబ్బందికి అభినందన





**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండలంలోని చిరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న డాక్టర్లు ఆరోగ్య సిబ్బందిని హైదరాబాదులోని రెయిన్ బో హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కంచర్ల రమేష్ సూచనల మేరకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా చిరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్న డాక్టర్లు జ్యోతి రాణి నాగ వినూత ఆరోగ్య సిబ్బందిని అభినందించి ఈ మేరకు లంచ్ బాక్స్ లను కంచర్ల రమేష్ నాయుడు మేనల్లుడు ఉప్పుగండ్ల అంకయ్య చౌదరి సురేంద్రలు అందజేశారు అనంతరం అంకయ్య చౌదరిని శాలువా కప్పి బొకేను అందజేసి సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ షఫీ పీహెచ్ఎన్ జ్యోతి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## ఉపాధి కూలీలతో సమావేశం



**మర్రిపాడు మేజర్ న్యూస్:**మర్రిపాడు మండలంలోని ఖాదర్పూర్ గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను స్థానిక ఏపీవో పి వెంకట్ నారాయణ మంగళవారం తనిఖీ చేసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలతల ప్రకారం పనులు చేసి ప్రభుత్వం ప్రకటించిన దినసరి కూలి రూ. 300/- పొందాలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు.అదేవిధంగా వేసవి దృష్ట్యా ఉదయం 6 నుంచి 11 లోపు పనులను పూర్తిచేసుకోవాలని కోరారు. పని ప్రాంతంలో కూలీలకు అన్ని విధాలుగా సౌకర్యాలతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశామన్నారు. అలాగే మర్రిపాడు మండల పరిధిలో ఉన్న అన్ని పంచాయతీల ఎస్సీ, ఎస్టీ,లతోపాటు ఉపాధి జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి పనులకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ బాల గంగిరెడ్డి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు

## రూ.320కి గరిష్ట పొగాకు ధర

**మర్రిపాడు మేజర్ న్యూస్:** జిల్లాలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో రోజురోజుకీ గరిష్ట ధరలు అమాంతంగా పెరిగి ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ తరుణంలో మంగళవారం కిలో గరిష్ట పొగాకు ధర 320 రూపాయలకు చేరింది. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వేలం కేంద్రానికి రైతులు 832 పొగాకు బేళ్లను తీసుకురాగా వాటిలో 796 బేళ్లను వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలవల్ల 18 బేళ్లు వెనుతిరిగినట్లు వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ తెలిపారు. వాటిలో నోసేల్ 4 నోబిడ్ 5 సి ఆర్ 8 బిఆర్1 పరిగణించబడ్డాయన్నారు. వేలంలో 18 కంపెనీల వ్యాపారస్తులు పాల్గొని రూ.2,83,78,899 కోట్లను వెచ్చించి 1,01,704 లక్షల కేజీల పొగాకును కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా కిలో గరిష్ట పొగాకు ధర 320 రూపాయలు పలుకగా కనిష్ట ద్వారా 205 రూపాయలు పలికి సరాసరి మొత్తం మీద 279.03 రూపాయలుగా నమోదయింది.

# ఉదయగిరి నియోజకవర్గం

## జలదంకి లో బెంబేలెత్తిస్తున్న గ్రామ సింహాలు..

### హడలెత్తున్న ద్విచక్ర వాహనదారులు







**జలదంకి, మేజర్ న్యూస్:-**గ్రామాన్ని రక్షించే గ్రామ సింహాలే ఇప్పుడు ప్రజల పాలిట మృత్యు సింహాలుగా మారుతున్నాయి. గుంపులుగుంపులుగా స్వయం విహారం చేస్తున్న వీధి కుక్కలు చూసి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. రాత్రి వేళలో ద్విచక్ర వాహన దారుల వెంట పడుతుండడంతో వాహనదారులు హడాలతున్నారు. మండలంలోని 17 పంచాయతీల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రతి వీధికి సుమారుగా ఐదు నుంచి ఆరుకు తక్కువ లేకుండా గ్రామ సింహాలు సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గ్రామ సింహాలను నియంత్రించడంలో పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. గ్రామ సింహాలపై నియంత్రణ లేకపోవడంతో వాటి సంతానం గణనీయంగా పెరుగుతూ పోతుందని గ్రామస్థులు వాపోతున్నారు. ప్రధాన రహదారులపై గుంపులు గుంపులుగా సంచరిస్తున్న శునకాలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులతో పాటు పరిసరాలలో ఉన్న ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పరిస్థితి ఇంతలా ఉన్నా నియంత్రణ చర్యలపై అధికారులు దృష్టి సారించకపోవడాన్ని స్థానిక గ్రామాల్లో ఉన్న ప్రజలు తప్పుపడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విధులకు వెళ్ళే వారు , ఇతరత్రా అవసరాల కోసం ఇళ్ల నుండి బయటకొచ్చే సమయాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటుందని వాపోతున్నారు. మహిళలు , విద్యార్థులు, చిన్నారులు ఒంటరిగా సంచరించేందుకు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. రాత్రి వేళల్లో కుక్కల అరుపులకు ప్రశాంతంగా నిద్రపోలేని పరిస్థితిలు నెలకొన్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. అధికారులు, పాలకులు సత్వర చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నేడు కరెంటుకు అంతరాయం-

### ఏఈ శ్రీహరి

**సీతారాంపురం మేజర్ న్యూస్**సీతారామపురం 33 ఫీడర్ మరమ్మతులు భాగంగా బుధవారం నాడు సీతారామపురం మండలంలో ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ ఏఈ శ్రీహరి తెలిపారు. వ్యాపారస్తులు ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

# గ్రామాభివృద్ధికి కీలకపాత్ర సర్పంచ్









## అభివృద్ధి ధ్యేయంగా కృషి

## సర్పంచ్ దాట్ల రమణారెడ్డి

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం ఏ కిస్తీపురం సర్పంచ్ గ్రామాభివృద్ధికి సర్పంచ్ కీలకపాత్ర వహిస్తూ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నారు ప్రభుత్వం ద్వారా నిధులు అరకొరగా వచ్చిన తన వంతు బాధ్యతగా గ్రామాభివృద్ధికి పనిచేస్తున్నారు పంచాయతీ పరిధిలో ఆరవీడు కిస్తీపురం చింతలపాలెం గ్రామాలు ఉన్నాయి ఈ గ్రామాలలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరిస్తూ పనిచేస్తున్నారు. 2021లో సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రభుత్వం ద్వారా పంచాయతీకి నిధులు వచ్చిన రాకపోయినా తన వంతు ప్రయత్నం గా పనులు చేస్తూ గ్రామాభివృద్ధికి సహకరిస్తున్నారు సుమారు పది లక్షల రూపాయలు వ్యయంతో చింతలపాలెం సిసి రోడ్డు అలాగే ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మరో ఐదు లక్షల రూపాయల ఖర్చుతో సిసి రోడ్డు ఏర్పాటు చేశారు ఆరవేటి పల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా సిసి రోడ్లు ఏర్పాటు చేశారు అదేవిధంగా చెత్త నుండి సంపద కేంద్రం చెత్తాచెదారంతో నిండిపోయి వృధాగా ఉండగా ఆ కేంద్రాన్ని శుభ్రపరచడం చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయడం అందులో బోరు మోటర్ బిగించి ఉపయోగం లోకి తెచ్చేందుకు సుమారు మూడు లక్షల రూపాయలు ఖర్చు చేశారు ప్రస్తుత చెత్త నుండి సంపద కేంద్రం ద్వారా గ్రామంలో అనారోగ్య పరిస్థితులు నెలకొనకుండా ఈ చెత్తను తరలించే ప్రయత్నం చేస్తున్నారు అలాగే జలజీవన్ మిషన్ ద్వారా కిస్తీపురం ఎస్సీ కాలనీకి పైపులైను బోరు మోటారు ఏర్పాటు చేసి ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేశారు సుమారు 3.5 లక్షలు ఖర్చు చేశారు అదేవిధంగా ఆరవేటి పల్లి ఎస్సీ కాలనీకి జలజీవన్ మిషన్ ద్వారా బోరు మోటారు పైపులైను ఏర్పాటు చేసి ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేశారు పంచాయతీ నిధులు లేక గడ్డు పరిస్థితుల్లో ఉన్నప్పటికీ గ్రామంలోని వీధి దీపాల ఏర్పాటు గాని చిన్న చిన్న మరమ్మత్తులు గాని చేయిస్తూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూస్తున్నారు భవిష్యత్తులో రానున్న రెండు సంవత్సరాల కాలంలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని ప్రభుత్వ నిధులు మంజూరైనట్లయితే పంచాయతీని అభివృద్ధిలో ఎంతో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మాపై ఉందని సర్పంచ్ తెలియజేస్తున్నారు

# నేరాల అరికట్టడికే కార్డన్ సెర్చ్..





## అనుమానితులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వండి

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## చామదల లో కార్డన్ సెర్చ్ నిర్వహించిన..

## జలదంకి ఎస్ఐ పి. ఆదిలక్ష్మి

**జలదంకి, మేజర్ న్యూస్ :-**శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా ప్రజల రక్షణ కోసమే పోలీసులు ఉన్నారని ప్రజల రక్షణ కోసం రాజీ పడే ప్రసక్తే లేదని నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు జలదంకి ఎస్ ఐ ఆదిలక్ష్మి తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని చామదల పంచాయతీ లో పోలీస్ సిబ్బందితో కలిసి కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్ లో పోలీస్ లు ఆయా ప్రాంతాలోని ముఖ్యమైన కూడళ్లు, గ్రామా శివారులు, అనుమానిత వ్యక్తులు,పాత నేరస్తుల ఇళ్ళు, పలు షాపులు, ఇతర ప్రాంతాల్లో అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, రికార్డులు లేని వస్తువులు, వాహనాలు మొదలైన వాటివి గుర్తించుటకు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి, కొత్తగా, అనుమానం ఉన్న వ్యక్తులను ఆరా తీశారు. ఈ కార్డన్ సెర్చ్ లో వాహనాల రికార్డులను పరిశీలించారు.నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని కోరారు. వారి ప్రాంతంలో చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 లేదా 100 కు తెలియజేయాలని కోరారు. యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని కోరారు. వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత చదువుపై శ్రద్ధ వహించాలని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎది మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని పదిమందికి ఉపయోగపడే విధంగా ఎదగాలని యువతకు సూచించారు. వాహనాలు నడిపే వారు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకో వాలని సూచించారు.

## కాకర్ల సురేష్ గెలుపు తథ్యం

## టిడిపి యువనేతమునగాల తిరుమలరెడ్డి




**జలదంకి, మేజర్ న్యూస్ :-**జరిగిన ఎన్నికల్లోకాకర్ల సురేష్ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని జలదంకి మండలం చామదాల టీడీపి యువనేత మునగాల తిరుముల రెడ్డి అన్నారు. మంగళవారం కాకర్ల సురేష్ కలసి ముందస్తు శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతు ఎవరు ఎన్నిరకాల పుకార్లు సృష్టిం చినా,సర్వే రిపోర్టుచెప్పినా సరే.ఉదయగిరినియోజకవర్గంలో కాకర్ల సురేష్ విజయం సాధిస్తారన్నారు. కాకర్ల సురేష్ గెలుపు కోసం కసిగా పనిచేశామన్నారు. ఎవరి హద్దుల్లో వారు ఉండటం మంచిదన్నారు. నోటికి వచ్చినట్టు మాట్లాడటం తగదన్నారు.

# కావలి నియోజకవర్గం

## గవర్నర్ అబ్దుల్ నజీర్ కు ఘన స్వాగతం








**నెల్లూరు (మేజర్ న్యూస్)** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు నెల్లూరుకు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు ఘన స్వాగతం లభించింది. గుంటూరు నుంచి రైలులో బయలుదేరిన గవర్నర్ మంగళవారం రాత్రి నెల్లూరు చేరుకున్నారు. నెల్లూరు రైల్వే స్టేషన్ లో జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ , విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ జిఎం సుందరవల్లి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ గవర్నర్ కు ఘన స్వాగతం పలికారు. బుధవారం ఉదయం వెంకటాచలం మండలం కాకుటూరు లోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ వేడుకల్లో గవర్నర్ పాల్గొంటారు. గవర్నర్ కు స్వాగతం పలికిన వారిలో జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్,రిజిస్ట్రార్ రామ చంద్రా రెడ్డి,పలువురు రెవెన్యూ, పోలీసు అధికారులు యూనివర్సిటీ ప్రొఫెసర్ లు తదితరులు వున్నారు.

# తీర ప్రాంత మత్స్యకార పెద్దలతో జిల్లా ఎస్పీ కె.ఆరీఫ్ హాఫీజ్ ఐపీఎస్ సమావేశం.




**బోగోలు మేజర్ న్యూస్:**–నెల్లూరు జిల్లా లోని కృష్ణ పట్నం నుండి ఉలవపాడు వరకు ఉన్న మత్స్యకార గ్రామస్థులతో ముఖాముఖి సమవేశం లో జిల్లా యస్.పి. కె.ఆరీఫ్ హాఫీజ్ ఐపీఎస్ పాల్గొన్నారు.శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేర నియంత్రణ గురించి కావలి రూరల్ పరిధిలోని జువ్వల దిన్నెలో తీర ప్రాంత మత్స్యకార గ్రామాలలోని గ్రామకాపులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించిన జిల్లా యస్.పి. పోలింగ్ వరకు ఎటువంటి వివాదాలు లేకుండా పోలీస్ శాఖకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కౌంటింగ్ ఆ తదుపరి కూడా సహకరించాలని కోరారు.అల్లర్లకు, గొడవల జోలికెళ్లవద్దు అని వివాదాలకు పాల్పడితే సహించేది లేదు అని ఎస్పి సూచించారు. ఏమైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ఎటువంటి విద్వేషాలకు గురికావొద్దు సంయమనంతో వ్యవహరించాలని తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయండి జరుగుతుందని అన్నారు. సత్ప్రవర్తన తో మెలగకపోతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అనవసరంగా కేసుల్లో ఇరుక్కుపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆ ప్రభావం కుటుంబ సభ్యులపై కూడా పడుతుంది. తద్వారా జీవితాలు పాడవుతాయి.గ్రామాల్లో తగాదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి సామరస్యంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో, స్నేహపూర్వకంగా, ప్రశాంత జీవనాన్ని గడపండి అన్నారు. ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి పోలీసు శాఖకు ప్రజలందరూ సహకరించాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యస్.పి తో పాటు డిఆర్ ఓ, కావలి డీఎస్పీ వెంకట రమణ, కావలి రూరల్ సిఐ నాగభూషణం, కావలి 1 టౌన్ సీఐ రాజేష్, బిట్రగుంట ఏస్,ఐ బోజ్య నాయక్, అల్లూరు ఏస్,ఐ శ్రీనివాసుల రెడ్డి, ఏ ఏస్,ఐ సుధాకర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుటుంబ వ్యవస్థ ఇక నిలువబడదు.



## త్వరలోనే కూలిపోతుందని అధ్యయనాలు చెపుతున్నాయి.

**నెల్లూరు డెస్క్**

అందుకు గల కారణాలు.....

1. అతి తెలివి/అన్నీ తెలుసు అనుకోవడం, గర్వము, డబ్బులు ఉన్నాయనే అహంకారం.
2. చిన్న తప్పులను కూడా భరించలేని అసహనం. ఓర్పు లేకపోవడం.
3. పిల్లలు, పెద్దలు కూర్చొని మనస్ఫూర్తిగా మాట్లాడుకోలేకపోవడం .
4. ఎక్కువ సమయం టి. వి , ఫోన్లు, ఇతర నెట్ ప్రోగ్రామ్ లలో మునిగిపోవడం. (ఎక్కడో ఉన్న సినిమా హీరో, హీరోయిన్లు ఏం తిన్నారో, ఏం చేస్తున్నారో చెప్పగలరు కానీ, ఇంట్లో అమ్మ నాన్న ఏం తిన్నారో వాళ్ళు ఏమి చేస్తున్నారో తెలియదు)
5. చిన్న విషయాలకు అలిగి, స్వంత వారితో కూడా దూరంగా ఉండటం.
6. ఎవరో ఒకరి నోటి దురుసుతనం, కోపం వల్ల కుటుంబం అంతా చెదిరిపోవడం.
7. ఆర్థిక విషయాలలో ఇంటి పెద్దల సలహా తీసుకోకపోవడం
8. భార్యాభర్తలు, తలితండ్రులు తరుచు గొడవలు పడుతుండడంతో పిల్లలు పెళ్లి అంటే భయం కలుగుతుంది. పెళ్లి వద్దనుకునే స్థితికి వచ్చేశారు.
9. మనిషికి మరో మనిషంటే గిట్టనితనం... పెత్తనం కోసం పోరాటం. ఒంటరితనం ఇష్టపడుతున్నారు.
10. మధ్యవర్తిత్వం నడిపేవారు లేరు. ఎవరిష్టానికి వారన్నారు. మంచి చెప్పినా నచ్చుటం లేదు.
11. కుటుంబ నిర్వహణ ఆనేది గొప్ప కళ. అది తెలియక పోవడం మరో కారణం.
12. మానవ సంబంధాలు, సున్నితత్వం మరచిపోయి, మొరటు వ్యవహారం వచ్చేసింది. భార్యాభర్తలు కలిసి కుటుంబాన్ని నడపడం మర్చిపోయారు. “నేను”, “నేనే”, “ నేను చెపితే చేయాలి” అనే ధోరణి ప్రబలిపోయింది.
13. సోషల్ మీడియా లో జరిగిందే నిజం, ఇంట్లో జరిగేది ఒక డ్రామా అన్నట్లు ప్రవర్తిస్తున్నారు.
14. ఎవరైనా మరణిస్తే ఒక ఆకర్షణీయమైన మెసేజ్ పెట్టేసి చేతులు దులుపుకుంటున్నారు... ఇండ్లకు వెళ్లి పలకరించడం లేదు. మోయడానికి కూడా నలుగురు వచ్చే పరిస్థితి లేదు.
15. ప్రజలంతా ఎవరికి వారే అన్నట్లు, నిర్లిప్తంగా ఉండిపోతున్నారు... ప్రక్కనే గొడవలు అవుతున్నా చూస్తూ వెళుతున్నారు తప్ప, ఆపే ప్రయత్నం చేయని పరిస్థితి. ఇదే పరిస్థితి కొనసాగితే, అతి త్వరలో కుటుంబ వ్యవస్థే కాదు, అసలు మానవ సంబంధాలు కూడా తెగిపోతాయి అనడం అతిశయోక్తి కాదేమో.

# 125 స్థానాలు కచ్చితంగా కైవసం చేసుకోనున్న కూటమి

- నడిపించగలిగే నాయకుడు ఉండడమే మన అదృష్టం

-ప్రభుత్వం నడపడం పెద్ద టాస్కె

-జగన్మోహన్ రెడ్డి పోవడమే ఈ రాష్ట్రానికి పెద్ద పరిష్కారం

-బంగారం లాంటి రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరి చేశాడు

-అమరావతిని పునర్ నిర్మించాలి... పోలవరాన్ని స్టార్ట్ చేయాలి

-గత ఐదేళ్లలో పోలవరం పురోగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

-సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే... అభివృద్ధి జరగాల్సిందే

-క్షణం తీరిక తీసుకునే వ్యక్తి కాదు చంద్రబాబు నాయుడు

-అతిధి గజపతిరాజు, విష్ణుకుమార్ రాజు, ధర్మరాజు, నేను అసెంబ్లీలో అడుగు పెడతాం

-నర్సాపురం పార్లమెంట్ సభ్యులు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామకృష్ణం రాజు



**నెల్లూరు (మేజర్ న్యూస్)** బంగారం లాంటి రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి కుక్కలు చింపిన విస్తరి చేశాడని, రానున్న రోజుల్లో ప్రభుత్వాన్ని నడపడం అన్నది నల్లేరు మీద నడక కాదని... ముళ్ళబాటపై ప్రయాణమేనని నరసాపురం పార్లమెంట్ సభ్యులు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామ కృష్ణంరాజు అన్నారు. కానీ క్లిష్ట పరిస్థితుల్లోనూ సమర్థవంతంగా ప్రభుత్వాన్ని నడిపించగలిగే నాయకుడు ఉండడమే మన అదృష్టమని తెలిపారు . కచ్చితంగా రాబోయే రోజులన్నీ మంచి రోజులేనని ధైర్యంగా చెప్పగలనని పేర్కొన్నారు . విజయనగరం పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, కూటమి అసెంబ్లీ అభ్యర్థులు అతిధి గజపతిరాజు, విష్ణుకుమార్ రాజు, ధర్మరాజులతో కలిసి రఘురామకృష్ణం రాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... ఈ ముఖ్యమంత్రి పోవడమే రాష్ట్రానికి పెద్ద పరిష్కారం అన్నారు. రాష్ట్రంలో పరిష్కరించాల్సిన సమస్యలు ఎన్నో ఉన్నాయన్న ఆయన ఏకకాలంలో అమరావతిని పునర్ నిర్మించాలని, పోలవరం పనులను యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలన్నారు. గత ఐదేళ్లలో పోలవరం పురోగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి అన్నది వాయువేగంతో జరగాలని, క్షణం తీరిక తీసుకొని వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు కాదని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ఆయన టీం తోనే వాయువేగంతో అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు కూడా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రకటించారని గుర్తు చేసిన రఘురామ కృష్ణంరాజు, అభివృద్ధి ద్వారా వచ్చే ఆదాయం తోనే ఆయన వాటిని అమలు చేయనున్నారని తెలిపారు. పెద్ద మెజారిటీతో కూటమి విజయం ఖాయమన్నారు. రాష్ట్రంలో పెద్ద మెజారిటీతో కూటమి విజయం సాధించడం ఖాయమని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. కూటమికి 125 స్థానాలకు తక్కువ కాకుండా వస్తాయన్న ఆయన, పోలింగ్ సరళిని పరిశీలిస్తే 125 స్థానాలకు పైగానే గెలిచే అవకాశం ఉందన్నారు. కూటమికి 125 స్థానాలకు పైగానే వస్తాయని వైకాపా నేతలే పందాలు కాస్తున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి భస్మాసురుడి వంటి వాడని అతడి నెత్తిపై అతడే చేయి పెట్టుకున్నాడని ఒక ప్రశ్నకు సమాధానంగా రఘురామ కృష్ణంరాజు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మాయమాటలను విశ్వసించి ప్రజలు ఎంతో భారీ మెజారిటీతో ఆయన్ని గెలిపిస్తే, చేజేతులా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తాడని కానీ అసెంబ్లీకి మాత్రం రాడని చెప్పారు. ఈ మాటలు వింటే ఒక పూట వస్తారేమో కానీ అసెంబ్లీ సమావేశాలలో మాత్రం జగన్మోహన్ రెడ్డి పాల్గొనరని రఘురామకృష్ణం రాజు తేల్చి చెప్పారు . జగన్మోహన్ రెడ్డి ఎన్నో దారుణాలు, అన్యాయాలను చేశారని మండిపడ్డారు.

పైడితల్లి అమ్మవారు, అతిధి గజపతి రాజు విజయనగరానికి రప్పించారు.

పైడితల్లి అమ్మవారు, అతిధి గజపతిరాజు నన్ను విజయనగరానికి రప్పించారని రఘురామకృష్ణం రాజు తెలిపారు. గత రెండు సంవత్సరాల క్రితం పైడితల్లి అమ్మవారిని దర్శించుకొమ్మని ఒక సిద్ధాంతి సూచించారని, కానీ నాకు అమెరికాకు వెళ్లడానికి వీసా ఉన్నప్పటికీ... ఒక ఎంపీగా విజయనగరం రావడానికి మాత్రం వీసా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పైడితల్లి అమ్మవారు మీ కుల దైవమని వెళ్లి దర్శించుకోవాలని సిద్ధాంతి సూచించిన తర్వాత అప్పటినుంచి అమ్మ వారిని దర్శించుకోవాలని ఎదురు చూశానని తెలిపారు . ఇప్పటికీ అమ్మవారి దయవల్ల కుదిరిందన్నారు. ప్రతి మూడవ మంగళవారం తన పేరిట గోత్రనామాలతో ఎన్నో నెలలుగా అమ్మవారి సన్నిధిలో పూజలు జరుగుతున్నాయని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. విజయనగరం వచ్చి కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు ను కలుసుకోవడం మర్చిపోలేని సంఘటన అని పేర్కొన్నారు. విజయనగరం అంటే నాకు ఎంతో ఇష్టమని, గాయకులు ఘంటసాల, సుశీల తో పాటు కళలు, సంగీతమన్న ఇష్టమేనని అన్నారు . విశాఖపట్నంలో ఆరేళ్లపాటు బీఫార్మసీ, ఎం ఫార్మసీ చదివానని కానీ విజయనగరం రాలేకపోయానని తెలిపారు .

వేలకు వేల ఎకరాలు గుప్త దానాలు చేసిన కుటుంబమన్నారు. రాష్ట్ర చరిత్రలోనే వేలకు వేల ఎకరాలను గుప్త దానం చేసిన చరిత్ర గజపతి రాజుల కుటుంబానిదని రఘురామకృష్ణం రాజు గుర్తు చేశారు. అంతటి దానాలు చేసిన కుటుంబంపై కూడా జగన్మోహన్ రెడ్డి కక్షతో వ్యవహరించారని, ఎంతోమంది గొప్ప వారిని అవమానించారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఢిల్లీతో సత్సంబంధాలు ఎంతో అవసరమని పేర్కొన్న ఆయన, ఒక క్రైసెస్ ను అవకాశంగా మలుచుకున్నానని తెలిపారు. ఢిల్లీ పెద్దలకు సత్ సంబంధాలు ఉన్నప్పటికీ, పార్లమెంటు టికెట్ ఎందుకు రాలేదని ప్రశ్నించవద్దన్న రఘురామకృష్ణంరాజు, దాని వెనుక సవాలక్ష కారణాలు ఉన్నాయని తెలిపారు. గత నాలుగు ఏళ్ళు జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యల వల్ల ఢిల్లీ కే పరిమితమైన నేను, సొంత నానమ్మ చనిపోతే రాలేకపోయానని, ఆమె సంవత్సరీకానికి కూడా హాజరు కాలేదని గుర్తు చేశారు. పోలీసుల ద్వారా నన్ను చంపించాలని జగన్మోహన్ రెడ్డి చూశారని, ఆ కేసుల నుంచి సుప్రీం కోర్టు ద్వారా నాకు బెయిల్ వచ్చి సరిగ్గా నేటికి మూడేళ్లని తెలిపారు. ఈ విషయాన్ని మా న్యాయవాది గుర్తు చేశారని పేర్కొన్నారు. 2021 మే 14వ తేదీకి ముందు జగన్మోహన్ రెడ్డిలో మార్పు రావాలని కోరుకున్నానని, నాపై అన్యాయంగా కేసులు నమోదు చేసి, పోలీసుల ద్వారా హతమార్చాలని చూశాక జగన్మోహన్ రెడ్డిని మార్చాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మే 14 వ తేదీ నా జన్మదినోత్సవం రోజు నన్ను చంపేస్తారని అనుకున్నాను. ఒక పెద్ద తాడు తీశారని దాన్ని నా మెడకు బిగిస్తారని భావించాను. కానీ నా కాళ్లు కట్టేసి ముసుగు ధరించిన పోలీసులు చిత్రహింసలకు గురి చేశారు. అప్పుడే నేను మంగమ్మ శపథం వంటి శపథం చేశాను. నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నా శపథాన్ని నెరవేర్చారు. జగన్మోహన్ రెడ్డిలో మార్పు రాదని తెలిసి మార్చాలని నేను ఒక్కడినే కాదు ఎంతోమంది కోరుకున్నారని రఘురామ కృష్ణంరాజు అన్నారు . విశాఖకు రాజధాని రాకపోవడం పెద్ద రిలీఫ్ అన్నారు. విశాఖపట్నానికి రాజధాని రాకపోవడం ఈ ప్రాంత ప్రజలకు పెద్ద రిలీఫ్ అని రఘురామకృష్ణం రాజు అన్నారు. ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉండిందన్నారు. విశాఖకు రాజధాని అవసరం లేదన్న ఆయన ఇప్పుడు ఈ ప్రాంత ప్రజలు ఊపిరి తీసుకుంటున్నారన్నారు. అమరావతి నుంచి రాజధానిని తరలించాలని నిర్ణయించుకున్నందుకు అక్కడి ప్రజలు, విశాఖపట్నం రాజధానిగా ఏర్పాటు చేయాలని నిర్ణయించినందుకు ఇక్కడి ప్రజలు జగన్మోహన్ రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. ఈ రెండు ప్రాంతాలలో వైకాపాకు శృంగభంగం తప్పదని, రాయలసీమ ప్రాంతంలో కొన్ని సీట్లు వస్తాయన్నారు. గొర్రె కసాయి వాడినే నమ్ముతుందన్నట్లుగా అక్కడి ప్రజలు వ్యవహరించారన్నారు . రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని, ఈనెల 14వ తేదీన వైకాపా మరణించిందన్న రఘురామ కృష్ణంరాజు, జూన్ 4వ తేదీన ఆ పార్టీకి పెద్దకర్మ నిర్వహించడం జరుగుతుందనడం లో ఎటువంటి సందేహం లేదన్నారు.

## మితభాషి అశోక్ గజపతిరాజు

కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు మిత భాషి అని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎన్ని వేధింపులకు గురిచేసిన ఇతరులకు చెప్పుకునే వారు కాదన్నారు. ఒకసారి నేను ఫోన్ చేసి, జగన్మోహన్ రెడ్డి ఆగడాలను న్యాయస్థానం దృష్టి తీసుకువెళ్దామని చెప్పిన ఆయన ఓపికతో వ్యవహరించారన్నారు. విజయనగర ప్రజలను, మాన్సాన్ ట్రస్టును జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ప్రత్యేకించి విజయసాయిరెడ్డి వ్యక్తిగతంగా ఎన్నో తప్పుడు పనులకు పాల్పడ్డారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. భగవంతుడు ఉన్నారని మంచి వాళ్లకు ఎప్పుడూ మంచే జరుగుతుందని రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఇంకా 13 రోజులు తరువాత, ఈ ప్రభుత్వం ఇంటికి పోక తప్పదు అన్నారు. అతిధి గజపతిరాజు, విష్ణుకుమార్ రాజు, ఉంగుటూరు జనసేన అభ్యర్థి ధర్మరాజు, నేను అసెంబ్లీలో అడుగు పెడతామని రఘురామ కృష్ణంరాజు ధీమా వ్యక్తం చేశారు

## మెడిసిన్స్ ధరలు తగ్గించిన కేంద్రం



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**మెడిసిన్స్ ధరలు తగ్గించిన కేంద్రంమధుమేహం, గుండె, కాలేయ జబ్బులు వంటి వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మందులు సహా 42 రకాల ఔషధాల ధరలను కేంద్రం తగ్గించింది. యాంటిసిడ్స్, మల్టీ విటమిన్, యాంటీ బయాటిక్స్ ధరలను తగ్గించింది. తగ్గిన ధరలను డీలర్లు, స్టాకిస్టులకు వెంటనే అందించాలని ఫార్మా కంపెనీలను ఆదేశించింది. ధరల తగ్గింపుతో 10 కోట్లకుపైగా షుగర్ వ్యాధిగ్రస్థులు లబ్ధి పొందనున్నారు. ప్రపంచంలోనే అత్యధిక మంది షుగర్ వ్యాధిగ్రస్థులు ఉన్న దేశాల్లో భారత్ ఒకటి.

## నగరంలో మాబ్ ఆపరేషన్ డ్రిల్ నిర్వహించిన ఎస్పీ హారిఫ్

### - అల్లరి మూకలను అణిచివేస్తాం





**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**ఎలాంటి కఠిన పరిస్థితులనైనా దీటుగా ఎదుర్కొనేలా మాబ్ ఆపరేషన్ డ్రిల్ ను పోలీసులు మంగళవారం నగరంలో నిర్వహించారు. ఈ డ్రిల్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ కె.ఆరీఫ్ హఫీజ్ ప్రజలను అవగాహన పరిచారు. సార్వత్రిక ఎన్నికలు -2024 కౌంటింగ్ నేపథ్యంలో పోలీసు సిబ్బంది సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించటమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది నెల్లూరు టౌన్ గాంధీ బొమ్మ వద్ద "మాబ్ ఆపరేషన్"మాక్ డ్రిల్ నిర్వహించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, హింసాత్మక చర్యలకు పాల్పడినా, ఎవరైనా అల్లర్లు చేస్తున్న సమయాల్లో ఎలా స్పందించాలి, జన సమూహాలను ఎలా కంట్రోల్ చేయాలి వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు.

జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరిమూకలను అణచి వేసేందుకు, అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రజాజీవనం జరిగేలా నిరంతరం అప్రమత్తంగా ఉండడం జరిగిందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అల్లర్లు గొడవలు సృష్టించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

ఈ మాక్ డ్రిల్ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్), అడిషనల్ యస్.పి.(ఏఆర్), నగర డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి, ఇన్స్పెక్టర్స్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మినరల్ జలం కావు.. అంతా జనరలే...



### -పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్ లు
### -లాభార్జినే ధ్యేయంగా ఏర్పాటు
### -కానరాని అధికారుల పర్యవేక్షణ
### -ప్రజల ప్రాణాలతో చెలగాటమే

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మానవాళికి, జీవకోటికి నీరు ప్రాణాధారం,మనుగడకు ఆధారం. మానవ తప్పిదం, భూగర్భ జలాల కలుషితంతో నేడు మంచినీరు వ్యాపారమైంది. ఒకప్పుడు మహానగరాలు, పట్టణాల్లో మంచి నీటిని కొని త్రాగే స్థితి. నేడు అది స్వచ్ఛమైన పల్లెలకు అలవాటు చేయబడి వ్యసనమై విస్తరిస్తోంది. అయితే దానిని వ్యాపారం చేసి లాభార్జనే ధ్యేయంగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారికి కాసుల పంట పండిస్తున్న వైనం. ఒకప్పుడు పట్టణాల్లో, పంచాయితీల్లో భారీ రక్షిత మంచినీటి ట్యాంకులు సుందరమైన రంగులతో తీర్చిదిద్దబడి సురక్షితమైన మంచినీటి పంపిణీ చేస్తూ, కుళాయిల వద్ద బిందెలతో క్యూ ఉండే దృశ్యాలు కనిపించేవి.నేడు ఆ పరిస్థితి పోయింది. కారణం రక్షిత మంచినీటి పంపిణీ అధికారుల పర్యవేక్షణ లేమితో సక్రమంగా జరగడం లేదు.పంచాయతీ పాలకవర్గాలు మరమ్మతులకు గురైన పైప్ లను సరిచేయడంలోనూ నిర్లక్ష్యం వహిస్తూ ఉంటున్నారు అన్న విమర్శలు ఉన్నాయి. నీటిని సరఫరా చేసే పైపులైనులు దెబ్బతిని ఉండటం, మురికి గుంటల్లో అవి దర్శనమిస్తూ ఆ జలాలను తాగిన వారు వివిధ రకాల రోగాల పాలవుతున్నారు. కలుషిత జలాలతో ముఖ్యంగా అతిసారం, కామెర్లు, కిడ్నీ వ్యాధి, తదితర రోగాలు పట్టిపీడిస్తాయి. కొందరు ఈ వ్యాధిని పడి మృత్యు వాత చెందినవారు లేకపోలేదు.

**రుచితో అలవాటు.. ఆపై ఇక వ్యసనమే**

ప్రభుత్వం అందించాల్సిన రక్షిత మంచినీటి పథకాలు అంత సురక్షితంగా లేకపోవడం కొందరి స్వార్థపరులకు వరంగా మారుతుంది. వాటర్ ప్లాంట్లకు సక్రమంగా అనుమతులు లేకున్నా, ఇబ్బడి ముబ్బడిగా ఏర్పాటు చేస్తున్నారు. మినరల్ శుద్ధి జలాలు అంటూ ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసుకొని త్రాగునీటి అవసరత ఉన్నవారి వద్దకే వెళుతూ చిన్నగా తీయనైన రుచితో అలవాటు చేస్తున్నారు. ఏ ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దకే కమ్మటి నీరు క్యాన్ల రూపంలో వస్తువు ఉండటం అది కాస్త వ్యసనమైపోయింది. వాస్తవానికి స్వచ్ఛమైన నీటికి ఎటువంటి రుచి ఉండదు. అయితే మినరల్ వాటర్ అంటూ చెప్పుకొస్తున్న ఈ జలాలు మాత్రం రుచిగా ఉంటున్నాయి. నీటిని శుద్ధి చేసే వివిధ రకాలైన ప్రాసెసింగ్ లో రుచి వచ్చేట్టుగా పలు కెమికల్స్ కలుపుతారు. అవి రుచిని ఇస్తాయి కానీ వివిధ రకాల వ్యాధులకు కారకాలు అవుతాయి అని వైద్య విశ్లేషకుల వాదన.అనంతసాగరం మండలంలోని ప్రభుత్వ అజమాషి కింద ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్ లు 10 వరకు ఉన్నాయి. ఇక వైయస్సార్ సుజల క్రింద 23 ప్లాంట్లు వివిధ పంచాయతీల్లో ఏర్పాటు చేసి ఉన్నారు. ప్రైవేటు యాజమాన్యంలో మరికొన్ని వాటర్ ప్లాంట్ లు ఉన్నాయి. వైద్య, ఆర్డబ్ల్యూఎస్, ఆహార సంరక్షణ శాఖ, పంచాయితీ శాఖల అధికారులు 15 రోజులకు ఓసారి, లేకుంటే కనీసం నెలకు ఒకసారి నీటిని ఫ్లోరిన్ శాతం ఇతర మినరల్స్ ఎంత ఉన్నాయి అన్నది ల్యాబ్ కు పంపి పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. అయితే అధికారుల సమన్వయ లోపంతో అటువంటి చర్యలు చేపట్టిన దాఖలాలు లేవనే చెప్పాలి. సోమశిల లో వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడు. ప్లాంటుకు సరైన అనుమతి లేకున్నా, మరో అడుగు ముందుకు వేసి ఏకంగా వాటర్ ప్యాకెట్లను తయారు చేస్తూ అనతి కాలంలోనే లక్షలు ఆర్జించాడు. ప్లాంట్ నిర్వహణ కోసం విద్యుత్ చౌర్యానికి కూడా పాల్పడుతున్నాడు అన్న విమర్శలు ఉన్నాయి. గతంలో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు ప్లాంటును సందర్శించి మొదటి తప్పిదముగా స్వల్ప రుసుముతో సరిపెట్టారు. ఈ తరహాలో మండలంలో పలుచోట్ల నాణ్యతకు తిలోదకాలు ఇచ్చి, ఎటువంటి సాంకేతిక ప్రమాణాలను పాటించకుండా ధనార్జనే ధ్యేయంగా సాగిపోతున్నారు.శుద్ధి జలాలు కాక శుద్ధ,కలుషిత నీటితో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇకనైనా ఆయా శాఖ అధికారులు ఈ తరహా వ్యాపారంపై కొరడా ఝులిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బెంగుళూరు రేవ్ పార్టీ నిర్వాహకుడు మంత్రి కాకాణి మిత్రుడే

### - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి విమర్శ



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**ంగుళూరు లోని ఎలక్ట్రానిక్ సిటీలో రేవ్ పార్టీ ఏర్పాటు చేసింది మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మిత్రుడు గోపాల్ రెడ్డేనని, ఆ ఫామ్ హౌస్ కూడా ఆయనదేనని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన గోవర్ధన్ రెడ్డి పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అంతర్రాష్ట్ర మాఫియాతో కాకాణికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు. 518 మంది ఎమ్మెల్యేలుండగా కాకాణి స్టికర్ తో ఉన్న కారు, ఆయన పాస్ పోర్టే రేవ్ పార్టీలో ఎందుకు దొరికాయని ఆరోపించారు. నేరం చేసిన ప్రతి సారి బుకాయించడం కాకాణికి అలవాటేన్నారు. సంఘవిద్రోహ శక్తులతో చేతులు కలిపిన కాకాణిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్రాష్ట్ర సమస్యగా పరిగణించి ఈ ప్రమాదక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలన్నారు.కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లోనే బెంగళూరు శివారులో రేవ్ పార్టీ జరిగిందన్నారు. గోవర్ధన్ రెడ్డి మాఫియా గ్యాంగే రేవ్ పార్టీకి అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు.సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి స్టికర్ ఉన్న కారుతో పాటు ఆయన పాస్ పోర్టు, కొకైన్ తదితర డ్రగ్స్ రేవ్ పార్టీ ప్రదేశంలో దొరికాయని తెలిపారు. రేవ్ పార్టీ జరిగిన ఫామ్ హౌస్ యజమాని గోపాల్ రెడ్డి మన కాకాణికి అత్యంత ఆప్త మిత్రుడని, నేరాలు చేసి ఎప్పుడు అడ్డంగా దొరికిపోయినా తాను చేయలేదని బుకాయించడం కాకాణికి మొదటి నుంచి అలవాటేనని విమర్శించారు.కల్తీ మద్యం పంచి ఏడుగురు అమాయకుల చావుకు కారణమైనప్పుడు కూడా కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకున్నాడని,
నకిలీ పత్రాల కేసులోనూ సుప్రీం కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకున్నాడు కానీ నేరం చేశానని ఒప్పుకోలేదన్నారు.నడిరోడ్డుపై పబ్లిక్ గా మర్డర్ చేసిన హంతకుడు కూడా తానే చేశానని ఒప్పుకోడని దుయ్యబట్టారు.కాకాణి గత చరిత్ర చూసుకుంటే అంతర్రాష్ట్ర మాఫియాతో ఆయనకు ఉన్న సంబంధాలు స్పష్టంగా కనిపిస్తాయన్నారు.2014 ఎన్నికల సందర్భంగా కల్తీ మద్యం పంచి ఏడుగురి ప్రాణాలు బలితీసుకున్న ఘటనలో కాకాణి సహ ముద్దాయిలు బెంగళూరుకు చెందిన డ్రగ్ మాఫియా, ఎర్రచందనం మాఫియా, లిక్కర్ మాఫియాలో కీలకమైన వ్యక్తి అని ఆరోపించారు.కల్తీ మద్యం కేసులో కాకాణి స్నేహితులైన రాజేంద్ర నిర్మల్ కుమార్, ఎస్ఎన్ సంతోష్, కార్గో లోకేష్, కార్గో రమేష్ నలుగురూ బెంగళూరు వారేన్నారు.ఇంటర్నేషనల్ స్మగ్లర్ అప్పూ ఇదే కేసులో రాజమండ్రి జైలులో ఉంటూ ప్రాణాలు కోల్పోయాడని,సింగపూరులో దొంగ పాసుపోర్టుతో దొరికిపోయిన వ్యక్తి కాకాణికి నకిలీ డాక్యుమెంట్ల కేసులో సహ నిందితుడని, అత్యంత నటోరియస్ మాఫియాతో కాకాణి గోవర్ధన్ రెడ్డికి చాలా సన్నిహిత సంబంధాలున్నాయన్నారు.ఇప్పుడు మళ్లీ కొకైన్ తదితర డ్రగ్స్ తో పాటు కాకాణి గోవర్ధన్ రెడ్డి స్టికర్ ఉన్న కారు, ఆయన పాస్ పోర్టుతో డ్రగ్ మాఫియా దొరికిపోయిందన్నారు.కర్ణాటకలో 224 మంది, ఆంధ్రాలో 175 మంది, తెలంగాణలో 119 మంది కలిపి 518 మంది ఎమ్మెల్యేలున్నారు. వారిలో ఒక్కొక్కరికి మూడు, నాలుగు ఎమ్మెల్యే స్టికర్స్ ఉంటాయన్నారు మూడు రాష్ట్రాల్లోని ఏ ఒక్క ఎమ్మెల్యే కారు రేవ్ పార్టీలో దొరకలేదు. ఏ ఎమ్మెల్యే స్టికర్ చిక్కలేదు. ఒక్క కాకాణి గోవర్ధన్ రెడ్డి స్టికర్ తో ఉన్న కారు మాత్రమే దొరికిందని, కాకాణి చెప్పినట్టు అది డూప్లికేట్ అయితే దానికి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్టికర్ మాత్రమే దొరికిందా. కాకాణి పాస్ పోర్టు అక్కడ ఎందుకుందని,
నకిలీ పత్రాల తయారీలో కాకాణిని మించిన డాన్ లేరు. కల్తీ మద్యం రాకెట్ లోనూ కాకాణే కింగ్. ప్రతి కేసులో కాకాణి జైలుకు పోకుండా తప్పించుకున్నాడు అంతే. మిగిలిన వారంతా జైలు ఊచలు లెక్కపెట్టారని,
కల్తీ మద్యం తయారీ, ఎర్ర చందనం స్మగ్లింగ్, డ్రగ్ మాఫియా, నకిలీ పత్రాలు సృష్టించడం, విదేశీ బ్యాంకుల స్టేట్మెంట్ల తయారీ, నకిలీ పాసుపోర్టులు, వీసాలు, ఇమ్మిగ్రేషన్ స్టాంపుల తయారీ, విదేశాల్లో ఆస్తుల పేరిట పత్రాల సృష్టీకరణ వంటి నేరాల్లో ప్రమేయమున్న అంతర్రాష్ట్ర ముఠా అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దీనిని అంతర్రాష్ట్ర సమస్యగా పరిగణించి మాఫియా నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 4న గ్యాంగ్ లీడర్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి సీటు నుంచి దిగిపోతున్నాడు. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారం చేపట్టబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.